## లోక్ అదాలత్‌లతో సమ న్యాయం : జూనియర్ సివిల్ జడ్జి




వివరాలు లోపలి పేజీల్లో...


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 29 సెప్టెంబరు, 2024 | పేజీలు :8


## కృత్రిమ మేధ కన్నా
# మానవమేధ చాలా గొప్పది

### విద్యార్థులు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలి
### ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ, పాఠశాల విద్యాశాఖ కరీంనగర్ జిల్లా పక్షాన జిల్లా స్థాయి సైన్స్ గ్రామ ఫెస్టివల్‌ను స్థానిక ఫిలిం భవన్‌లో శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్ హాజరై మాట్లాడారు. కృత్రిమ మేధ కన్నా మానవ మేధ చాలా గొప్పదన్నారు. అందుకే విధ్యార్థులు ప్రశ్నించడం నేర్చుకోవాలని, ప్రశ్నిస్తేనే మానవ ప్రగతి సాధ్యమవుతుందన్నారు. విధ్యార్థులకు ఇటువంటి పోటీలు ప్రేరణ ఇస్తాయన్నారు. చదివిన దాని కంటే విన్నది, విన్నదాని కంటే చూసింది బాగా గుర్తుంటుందన్నారు. నాటకీకరణ ద్వారా బోధిస్తే పిల్లలకు సులువుగా అర్థమవుతుందన్నారు. డీఈవో జనార్ధన్ మాట్లాడుతూ పిటిఏలో పిల్లల ప్రదర్శన కరీంనగర్ అర్బన్ నుంచి ప్రారంభించాల్సిందిగా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. సైన్స్ అధికారి చాడ జైపాల్‌రెడ్డి, మండల విద్యాధికారి జి.ప్రమోద, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరితలు, న్యాయనిర్ణేతలుగా గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, కె.సత్యనారాయణ, వి.ఆంజనేయులు, కెఎస్ అనంతాచార్యులు పాల్గొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్యాలకు సంబంధించిన 23విద్యార్థి బృందాలు పాల్గొని డ్రామాలు ప్రదర్శించాయి. ఇందులో నుంచి ఒకే ఒక బృందం రాష్ట్రస్థాయి ఎంపిక జరుగుతుందని సైన్స్ అధికారి తెలిపారు.విజేతలుగా పారమితహైస్కూల్‌కు ప్రథమ బహుమతి, సెయింట జార్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (కొత్తపల్లి)కు ద్వితీయ బహుమతి, భగవతి హై స్కూల్‌కు తృతీయ బహుమతిలకు ఎంపికయ్యారు.



# సిపిఐలో చేరికలు

**ప్రజాపక్షం /వేములవాడ :** వేములవాడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పలువురు సిపిఐలో చేరారు. వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి కడారి రాములు, వేములవాడ పట్టణ కార్యదర్శి గాజుల పోశెట్టి కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు భూతాల శ్రీనివాస్, సుంకపాక మల్లేశంలను సీపీఐ పార్టీ లో చేర్చుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో సీపీఐ పార్టీ సభ్యులు గ్రామ, వార్డు కౌన్సిలర్లుగా సర్పంచులుగా పోటీలో ఉంటారని తెలిపారు. అంతే కాకుండా పట్టణంలో డ్రైనేజీ, రహదారులు, సీసీ రోడ్లు అసంపూర్తిగా ఉన్నవాటిని పూర్తి చేయాలని, అలాగే సివిల్ హాస్పిటల్లో సిటీ స్కాన్, మరియు ఇతర టెస్టులకు సంబందించిన సదుపాయాలు ఏర్పాటు చేయాలని,అగ్రహారం కాలేజీ కి సంబంధించి విద్యార్థులకు బస్ డిపో ప్రక్కన, గుబ్బంవాని పల్లెలో, చంద్రం పేటలో ఒక హాస్టల్ ఉండడంతో రావడానికి పోవడానికి విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి విద్యార్థులకు ప్రభుత్వం వెంటనే వారికోసం రవాణా సౌకర్యం కల్పించాలని కొరారు. ఈ కార్యక్రంలో ఎల్లా దేవరాజ్, కుమ్మరి లక్ష్మ ణ్, బొంబాయి లక్ష్మ ణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వీధి కుక్కల స్వైర విహారం..
### శునకాలకు వింతవ్యాధి..



వివరాలు లోపలి పేజీల్లో...

# ఎన్జీవో సంస్థలు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినావ్
### పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.శనివారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రాఘవేంద్ర పబ్లికేషన్స్ పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ,వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ అందజేసిన స్టడీ మెటీరియల్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు సిద్ధం కావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.లక్ష్మ ణచందా మండలంలోని ఉన్నత పాఠశాలలో చదువుతున్న 364 మంది పది తరగతి విద్యార్థులకు సరిపడినన్ని పుస్తకాలు ఏరియా డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేసిన వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు.ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు మరిన్ని ఎన్జీవో సంస్థలు ముందుకు రావాలని సూచించారు.విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ వినియోగించుకొని పరీక్షలను సిద్ధం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ రవీందర్ రెడ్డి,ఎన్జీవో ప్రోగ్రాం అధికారి వై.బ్రహ్మన్న, ఎన్జీవో ప్రతినిధులు అంబేద్కర్,హంగమన్న, ఎస్.ఆర్.పబికేషన్స్ ప్రతినిధి సాయినాథ్, విద్యార్థులు,అధికారులు పాల్గొన్నారు.

### నిర్మల్ కస్తూర్బా పాఠశాలలో
## ఆకస్మిక తనిఖీలు
### మహిళా కమిషన్



వివరాలు లోపలి పేజీల్లో...

### క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్‌లో ఉద్యోగ సంఘ నాయకులను
## తప్పించారా..?
### సెటిల్మెంట్ చేసే ప్రయత్నం చేసింది ఎవరు..?

వివరాలు లోపలి పేజీల్లో...

## రహదారికి మరమ్మతులు చేపట్టాలి



**ప్రజాపక్షం /ముత్తారం :** ఇటీవలే కురిసిన భారీ వర్షాల వరద ప్రవాహానికి రహదారి కొట్టుకపోయిన రహదారిని మరమ్మతులు చేపట్టాలని పారుపల్లి గ్రామస్తులు వేడుకుంటున్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రం నుండి పారుపల్లి గ్రామానికి వెళ్లే రహదారి వర్షాల వరద ప్రవాహానికి రోడ్డు కొట్టుకపోగా రహదారి అస్తవ్యస్తంగా మారడంతో వాహనదారులు అటువైపు రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్న సంబంధిత శాఖల అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు వాహనదారులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు.పారుపల్లి గ్రామానికి వెళ్లే తారు రోడ్డు గుర్రాల వాగు వద్ద వరద ప్రవాహానికి గతంలో పోసిన మట్టి రోడ్డు పైపులు కొట్టుకపోగా అటువైపు రాకపోకలు బందు అయ్యాయి. పారుపల్లి గ్రామస్తులు ముత్తారం మండల కేంద్రానికి గుర్రాల వాగు నుండి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేందుకు కేవలం రెండు కిలోమీటర్లు దూరం ఉండగా గుర్రాల వాగు రహదారి వర్షాల కారణంగా కొట్టుకపోవడంతో ముత్తారం మండల కేంద్రానికి, అలాగే విద్యార్థులు మోడల్ స్కూల్, తోపాటు తాసిల్దార్ కార్యాలయానికి ఇతర అవసరాల కోసం ప్రజల అదనంగా 5 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి వస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి గుర్రాల వాగు వద్ద తెగిపోయిన రహదారికి మరమ్మత్తులు చేపట్టాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# మంద నాగేశ్వరరావు మృతి పట్ల శ్రద్ధాంజలి



ప్రజాపక్షం/నర్సాపూర్;ఖమ్మం జిల్లా మధిర మండలంలో టెక్నికల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న మంద నాగేశ్వరావు హ ఠాన్మరణం చెందాడు.ఆయన మరణాని కి శ్రద్ధాంజలి ఘటిస్తున్న నిర్మల్ జిల్లా నర్సాపూర్మండలంఉపాధిహామీసిబ్బం ది ,మండల కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు,నాగేశ్వరావుఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# పరీక్ష ఫీజు గడువు పొడగింపు

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కాగజ్‌నగర్‌లో గత సంవత్సరం డిగ్రీలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు సెమిస్టర్2 పరీక్ష ఫీజు అపరాధ రుసుము రూ. 500తో చెల్లించడానికి అక్టోబర్ 2 వరకు యూనివర్సిటీ అధికారులు గడువు పొడగించినట్లు కోఆర్డినేటర్ తూడూరు దత్తాత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా 202425 సంవత్సరాని పరీక్ష ఫీజు , డిగ్రీ 2,3వ సంవత్సరం విద్యార్థులు తమ ట్యూషన్ ఫీజు చెల్లించేందుకు ఈనెల 30వ తేదీ వరకు చెల్లించాలని తెలిపారు.పూర్తి వివరాల కోసం 738292 9651,9494314314, 986 639 86 78 లను సంప్రదించాలని సూచించారు.

# రేబిస్ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన



ప్రజాపక్షం/దండేపల్లి :రేబిస్ వ్యాధులపై దండేపల్లి పశువైద్యాధికారి డాక్టర్ ధన్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని రెబ్బెనపల్లి జడ్‌పిఎస్ఎస్ పాఠశాలలో విద్యార్థుల కు రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ధన్ రాజ్ మాట్లాడుతూ , కుక్కల ద్వారా రేబిస్ వ్యాధి నివారణ గురించి వివరించారు. దండేపల్లి పశు వైద్యశాలలో కుక్కలకు ఆంటిబయాటిక్ టీకాలు వేయడం జరుగుతుందని అన్నారు. రేబిస్ వ్యాధికి గురికాకుండా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు రాజు ,పంచాయతీ సెక్రటరీ గంగారాం, ఉపాధ్యాయులు,విద్యార్థినివిద్యార్థులుపాల్గొన్నా రు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాపక్షం/చొప్పదండి:చొప్పదండి పట్టణంలో 2022 ఫిబ్రవరిలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ జనరల్ సెక్రటరీ పెద్దెల్లి అనిల్ కోరారు. పనులు ప్రారంభించిరెండేళ్లఅవుతున్నాఇప్పటికీనిర్మాణం పూర్తి కాలేదని, ఇప్పటికైనా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు.

# తల్లీ బిడ్డల ఆరోగ్యానికి పోషకాహారమే ముఖ్యం



ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్:తల్లిబిడ్డల ఆరోగ్యానికి పోషకాహార పదార్థాలతో కూడిన ఆహారాన్ని తల్లి బిడ్డకు అందిస్తూ ఆరోగ్య సమాజానికి కారణమవుతున్న అంగన్‌వాడీ టీచర్లకు అభినందనలు అని మహిళా కమీషన్ సభ్యురాలు సూదం లక్ష్మీ అన్నారు. శనివారం రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో 'పోషక అభియాన్' కార్యక్రమాన్ని సెప్టెంబర్ 0130 ల మధ్య పోషక మాసాన్ని అర్బన్ పరిధిలో మాతా శిశు సంక్షేమశాఖ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు మాతా శిశువులకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో రసూల్ బి, నందిని, డాక్టర్ అంజన, లావణ్య, అంజలి దేవి, ధర్మనాయక్ పాల్గొన్నారు.

# శునకాలకు వింతవ్యాధి..



ప్రజాపక్షం/నర్సాపూర్‌జి:మండలంలోని పలు గ్రామాల్లో వీధికుక్కలు నున్నల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి.కొన్ని రోజుల వ్యవధిలో దాదాపు 15 మందికి కుక్కల దాడిలో గాయాల పాలైయ్యారు.వృద్ధులు,చిన్నారులు,మహిళలపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడులకు పాల్పడుతున్నాయి.ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయో అని స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.పంచాయితీ అధికారులు కూడా వీధి కుక్కల సమస్యలను పరిష్కరించలేక పోతున్నారని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అది అలా ఉండగా ఈ మధ్యనే శునకాలకు వింత వ్యాదిసోకింది.ఈ వ్యాధి సోకినా వీధి శునకాలు కాలనీల్లోని ఇండ్ల ముంగిట్లోకి రావడంతో కాలానివాసులు బీదరించుకుంటున్నారు.ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# కీపింగ్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలి




ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి ఏవో కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బొమ్మెన సురేష్ సిఐటియు నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నిర్మల్ జిల్లా లోని బాసర ట్రిబుల్ ఐటీ హౌస్ కీపింగ్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలని జి.ఓ60 ప్రకారము వేతనాలు చెల్లించాలి 2022 సం నుండి ఇప్పటి వరకు వి.డి.ఏ డబ్బులు వెంటనే విడుదల చేయాలని కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని,తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ పరిశ్రమలు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్స్,నాన్ పర్మినెంట్,రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు శాఖల్లోని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,యూనివర్సిటీ నాన్ టీచింగ్,మున్సిపల్,గ్రామ పంచాయతీ తదితర స్థానిక సంస్థలు,వైద్య ఆరోగ్య రంగం,విద్యుత్ రంగం,సింగరేణి,ఆర్టీసీ తదితర రంగాల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,కనీస వేతనాలు పెంచాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని,1979 వలస కార్మిక చట్టం,పటిష్ఠంగా అమలుపర్చాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని.ఈ కార్యక్రమంలో బాసర ఐఐఐటి యూనియన్ అధ్యక్షుడు ఫిరోజ్,కార్యదర్శి సాయిలు,రేంజర్ల భారతి,సాయి బాబా,లింగన్న,సిద్ధు,గంగన్న,యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఆకాష్,సాయి,రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు




ప్రజా పక్షం/పెద్దపెల్లి రూరల్ : శనివారం రోజున పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.భగత్ సింగ్ దేశ స్వతంత్ర ఉద్యమంలో అనేక మందిని చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి విప్లవ మార్గంలో దేశానికి స్వతంత్రం తీసుకురావాలని అనేక ప్రయత్నాలు చేసి,అనేక ఉద్యమాలు నడిపి చివరకు అతి చిన్న వయసులోనే 23 సంవత్సరాలకు బ్రిటిష్ వాళ్ళ చేతిలో ఉరితీయబడ్డ గొప్ప దేశభక్తుడని ఎంతోమంది నాయకులు బలిదానం మన దేశ స్వాతంత్రం మన దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే బాధ్యత మన పైన ఉందని అల్లెంకి శ్రీనివాస్ గారు తెలియజేశారు.ప్రతి విద్యార్థి ఎన్ఎస్ఎస్ లో చేరి మనవంత బాధ్యతగా సామాజిక సేవ చేయాలని ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎమ్. ఏ. సమద్ సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపల్ జే.రవీందర్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# మంత్రి నిర్ణయాన్ని సైతం ధిక్కరిస్తున్న కాంగ్రెస్ ముత్తారం మండల శాఖ

ప్రజాపక్షం/ముత్తారం:తెలంగాణరాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబునిర్ణయాన్ని సైతం కాంగ్రెస్ ముత్తారం మండల శాఖ ధిక్కరిస్తున్నట్లు కనిపిస్తుందని బిఆర్ఎస్ ముత్తారం మండల అధ్య క్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ముత్తారం మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన మెంగాని తిరుపతి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో స్వయంగా మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా పార్టీ కండువా కప్పుకొని కా ంగ్రెస్ లో చేరగా, ఆయన చేరికను కాంగ్రెస్ ముత్తారం మ ండల శాఖ నిలిపివేసినట్లు ప్రకటించడం పట్ల ఇది అర్థమవుతుందని ఆయనతెలిపారు.పార్టీలో నాయకుల వ్యవహా ర తీరు ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగాఆయన వి మర్శించారు.ఎవరికీవారేతమఇష్టానుసారంగాగ్రూప్ రా జకీయాలను కొనసాగిస్తే ప్రజలకు న్యాయం జరుగదని అన్నారు.

# ఎస్సైకి శాలువాతో సత్కారం

ప్రజాపక్షం/రామడుగు:రామడుగు మండల పోలీసు స్టేషన్ ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన వి.శేఖర్‌ను దళిత సంఘాల నాయకులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి భారత రాజ్యాంగ పుస్తకం అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమ్ ఆర్మీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు బోయిని పల్లి చంద్రయ్య, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తూరి రాజయ్య, నేషనల్ హ్యూమన్ రైట్స్ సామాజిక సేవా చొప్పదండి నియోజకవర్గ అధ్యక్షుడు జెట్టిపల్లి అనిల్ కుమార్, భీమ ఆర్మీ నాయకులు తదితరులున్నారు.

# పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ప్రజాపక్షం/నేరడిగొండ :మండలంలోని మండలంలోని కుంటాల బాలికల ఆశ్రమ పాఠశాలలో కోతుల బెడద నివారణ కోసం ఆడపిల్లల సెక్యూరిటీకై పెద్దపేట వేస్తూ చేపట్టిన ప్రహరీ చుట్టు సోలార్ కంచెను శనివారం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు.విద్యార్థుల సాంస్కృతిక సాంప్రదాయ సమావేశపు ప్లాట్ ఫామ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని ఎల్లవేళలా మీకు అండగా నేనున్నానని మీకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడానికి నేనెప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబారావు,బిఆర్ఎస్ నాయకులు సజన్,తుల శ్రీనివాస్ ఉన్నారు.

# మహాజన సభ



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘంలో శనివారం నాడు సొసైటీ చైర్మెన్ కె.నర్సింహారెడ్డి అధ్యక్షతన మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి అందరు సహకరించాలని కోరారు. సొసైటీ కార్యదర్శి సంగమేశ్వర్‌గౌడ్ జమా ఖర్చు నివేదికలను సంఘ సభ్యుల ముందు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి, శ్రీనివాస్, రమేష్, వెంకట రాములు, కృష్ణ, బాబు పాల్గొన్నారు.

# భర్తకు 44... భార్యకు 102ఏళ్లు

ప్రజాపక్షం/ఎడపల్లి:రాబోయే స్థానిక ఎన్నికల కోసం అధికారులు రూపొందించిన ముసాయిదా ఓటరు జాబితా గతంలో మాదిరిగానే తప్పుల తడకగా ఉంది. ఎడపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని 5వ వార్డుకు చెందిన ఓటరు జాబితాను పరిశీలిస్తే అందులో ఓ మహిళకు వయస్సు భర్త వయస్సు కంటే ఎక్కువ సంవత్సరాలుగా కనిపించాయి. ఓటరు జాబితాలో తప్పులను సవరించడానికి ఇటీవల పోలింగ్ బూత్‌ల వారిగా సిబ్బంది అధికారులు వెల్లడించినా యధా విధిగా తప్పులతో జాబితా విడుదల కావడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన ఎం.శేఖర్ గౌడ్ కు 44సంవత్సరాల వయస్సు ఉండగా, అతని భార్య ఎం.రజిని వయస్సును 102సంవత్సరాలుగా ముద్రించడం గమనార్హం. ఇలాంటి పొరపాట్లు ఇంకెన్ని ఉన్నాయో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# విద్యార్థులకు అవగాహన సదస్సు



ప్రజాపక్షం/నందిపేట్ ;నందిపేట్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు శనివారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నందిపేట పోలీసు స్టేషన్ సిబ్బంది వసంతరావు, లింగం, విఠల్, రాజేష్ పాల్గొని కళాశాల విద్యార్థులకు ట్రాఫిక్ నియమ నిబంధనలు, డ్రైవింగ్ లైసెన్సు, హెల్మెట్ ఆవశ్యకత, ధూమపానం, మద్యపానం, డ్రగ్స్ వంటి దురలవాట్లు, ట్రిపుల్ రైడింగ్ యొక్క దుష్పరిణామాలు, యాంటీ రాగింగ్, డయల్ 100, మహిళా భద్రత, క్రమశిక్షణ తదితర అంశాలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రాజ్ కుమార్, విభాగాధిపతులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నవోదయ సీటు సాధించిన వివేకానంద పాఠశాల విద్యార్థి



ప్రజాపక్షం/జన్నారం :జన్నారం మండలం లోని కలమడుగు వివే కానంద పాఠశాలకు చెందిన బండ సాకేత్ నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధిం చాడు. సాకేత్ రెండో విడత జాబితాలో సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సతీష్‌గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని, ప్రిన్సిపాల్‌తో పాటు పాఠశాల ఇంచార్జి తిరుపతి , ఉపాధ్యాయులు అభి నందించారు.

## స్వచ్ఛతా హీ సేవ అందరి సంరక్షణ



ప్రజాపక్షం/ఖానాపూర్:ఖానాపూర్ మండలం బాదన్ కుర్తి గ్రామపంచాయ తీలో ఓటర్ సభ్యత్వ నమోదు పత్రులను గ్రామపంచాయతీ కార్యదర్శి సురేందర్ కి అందజేసిన ఖానాపూర్ ఎంపీడీఓ సునీత,ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటరు నమోదు చేసుకోవాలని,ఈ ఓటర్ సీట్లను గ్రామం లో ప్రతి ఒక్కరికి చూపి సరైనవో కాదో తెలుసుకోవాలని సూచిం చారు.అలాగే స్వచ్ఛత హీ సేవ కార్యక్రమ ంలో భాగంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాల యందు గ్రామపంచాయతీ సి బ్బంది చేత పాఠశాల ఆవరణ శుభ్రం చేసి పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు దరి చేరవని,గ్రామంలో ప్రతి ఒక్క రు తమ పరి శీలలుశుభ్రంగాఉంచుకోవాలని అనా న్నరు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నాకర్ రావు,పంచాయతీ కార్యదర్శి సురేందర్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధుల మెడికల్ క్యాంపు



ప్రజాపక్షం/కొత్తపల్లి:ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లా చైర్మన్ పెండ్యాల కేశవరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల వారోత్సవాల సందర్భంగా ఉచిత మెడికల్ క్యా ంపునునిర్వహించారు.కరీం నగర్ రూర ల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలో వృద్ధులకు పరీక్షలు నిర్వహి చారు. ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ మె ంబర్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి పాల్గొన్నా రు. 108 మంది వయోవృద్ధులకు ఉచితంగా బిపి, షుగర్ టెస్ట్ చేసి మందులు అందజేశా రు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా క్టర్ ఎంఎల్ఎన్ రెడ్డి, సిడిపిఓ సబిత, కాం గ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీ నివాస్,రెడ్‌క్రాస్‌సొసైటీసిబ్బందిపాల్గొన్నారు.

## నవజాత శిశువు యూనిట్‌లో పరికరాల ఏర్పాటు



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : నవజాత శిశు యూనిట్ లో అవసరమైన పరికరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుం టున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శని వారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ తొ కలిసి పరిశీలించారు.ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నవజాత శిశువుల ప్రత్యేక విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. నవజాత శిశువుల సంరక్షణ యూనిట్ లో అవసరమైన పరికరాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నవజాత శిశువుల సంరక్షణ యూనిట్ లో అవసరమైన 25 నుంచి 30 లక్షల గల పరికరాలను తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూపు సహకారంతో సిఎస్ ఆర్ లో భాగంగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుం టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి, ప్రాజెక్టు మేనేజర్ మేరీ, నల్ల ఫౌండేషన్ నల్ల మనో హర్ రెడ్డి,జిల్లా సుపరెండెంట్ డా.శ్రీధర్, ఆర్.ఎం.ఓ.డా.రవీందర్, సీనియర్ పిల్లల వైద్యులు డా.వాసుదేవ రెడ్డి,ఆసుపత్రి సిబ్బంది,పాల్గొన్నారు.

## రుణాలు సకాలంలో చెల్లించాలి



ప్రజాపక్షం/చిగురుమామిడి:కరీంనగర్ జిల్లా చిగురుమా మిడి మండల సహకార సంఘం అర్ధ వార్షిక మహాసభను చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు దాదాపుగా రూ.11. 50 కోట్ల రూపాయలను దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాల రూపంలో అందించామని పేర్కొన్నారు. గత యాసంగి సీజన్‌లో ప్యాడీ సెంటర్ల ద్వారా 1.40 లక్షల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. రైతులు కళ్ల పరి శ్రమకు, పాడి పరిశ్రమకు, ఇతర వ్యాపారాలకు రుణాలు తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని సూచించారు. రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ప్రాథ మిక వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చే యాలన్నారు. సంఘ ఉపాధ్యక్షుడు కరివేద మహేందర్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ వనజ, సంఘం డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, అందె స్వామి, చిట్టుమల్ల శ్రీనివాస్, ముద్రకోల రా జయ్య, పోతరవేని శ్రీనివాస్ యాదవ్, పేరాల లక్ష్మి , లక్ష్మి , బండి లక్ష్మి , సొసైటీ సీఈవో నర్సయ్య, సంఘ సభ్యులు, రైతులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వయోవృద్ధుల సమస్యలకు సత్వర పరిష్కారం



ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి:వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమల్లో భాగంగా వృద్ధుల నుంచి వచ్చిన సమస్య లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఆర్డీవో మహే శ్వర్ అన్నారు. వయోవృద్ధుల వారోత్సవాల్లో భాగంగా వృద్ధుల సంరక్షణ చట్టాలపై స్థానిక జడ్పీ క్వార్టర్స్‌లో గల వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లో శనివారం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు హాజరైన ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల నుంచి వస్తున్న ఫిర్యాదులపై ప్రతి నెల రెండు సార్లు సమావేశమై కేసులను పరిష్కరిస్తా మని తెలిపారు. వయోవృద్ధుల డేకేర్ సెంటర్‌లో వయోవృ ద్ధులసమస్యలపై కౌన్సిలింగ్ నిర్వహిస్తామన్నారు. వృద్ధుల రక్షణకు ఎటువంటి సాయం చేయడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. వృద్ధులు తమ సమస్యలపై ఆన్‌లైన్ లోనూ ఫిర్యాదు చేయవచ్చని, వయోవృద్ధుల హెల్ప్‌లైన్ 14567కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. ఈ సదస్సులో అడ్వకేట్ కొమురయ్య వయోవృద్ధుల సంరక్షణకు అమ లులో ఉన్న చట్టాలను గురించి వివరించారు. వృద్ధా ప్యంలో ఉన్న తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలపై ఉందన్నారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ నియమావళిని ప్రభుత్వం 2011లో రూపొంది చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అర్బన్ సిడిపిఓ కె.సబితాకుమారి, డిఐఓ సాజిదా, వయోవృద్ధుల సంఘం బాధ్యులు వుచ్చిడి మోహన్‌రెడ్డి, సముద్రాల జనా ర్దన్‌రావు,పెండ్యాలకేశవరెడ్డి,వెల్పులరామేశం పాల్గొన్నారు.

## నేటి యువత భగత్ సింగ్ జీవిత చరిత్రను చదవాలి



ప్రజాపక్షం/ మంచిర్యాల : అఖిలభారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో భగత్ సింగ్ 117వ జయంతి సందర్భంగా శనివారం జయంతి కార్య క్రమాన్ని ఏరాటు చేశారు. ఎఐవైఎఫ్ నాయకులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి లింగం రవి, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నేటి యువకుల చేతిలో ఉందని, కొన్ని మతోన్మాద పార్టీలు సంస్థలు దేశ సమగ్ర తను, లౌకికవాదాన్ని రాజకీయ లబ్ధి కోసం విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారని అన్నారు. యువత మాదకద్ర వ్యాలు, మత్తు పానియాల వైపు చూడకూడదని విద్యా రంగంలో ముందుండాలని అన్నారు. భగత్ సింగ్ ఆశ యాల బాటలో పయనించాలని, ఆయన ఆశయ సాధన దిశగా యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకల రాజేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల సత్యం, ఎఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ అభిరామ్, కో కన్వీనర్ సిదార్థ, జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్, జిల్లా నాయకులు పర్స శ్రీనివాస్, సత్తయ్య, పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యాసనా సామర్థ్యాలను పెంపొందించాలి



ప్రజాపక్షం/తిర్యాణి : విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలని తిర్యాణి మండల విద్యాధికారి అంజయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని తలండి, బోర్డం, తదితర పాఠశాలలను సందర్శించారు. విద్యార్థు లకు నిర్వహించబోయే నేషనల్ అచీవ్‌మెంట్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచేలా చూడాలని ఉపా ధ్యాయులకు సూచించారు. అలాగే విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్య మైన మధ్యాహ్న భోజనాన్ని అందించా లని, యూడైస్ ప్రక్రియను ఖచ్చిత త్వంతో నిర్ణిత గడువులోగా పూర్తి చేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన



ప్రజాపక్షం/ మందమర్రి : తిరుమల తిరుపతి దేవస్థానంలో లడ్డూ తయారీలో కలుషితం చేయబడిన నెయ్యి వాడి హిందువుల మనో భావాలను కించపరచడాన్ని నిరసిస్తూ మందమర్రి పట్టణంలో హిందూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. రామాలయం శివకేశవ ఆలయం మొదలుకొని స్థానిక బస్టాండ్ చౌరస్తా వద్దకు హిందూ బంధువులు చేరి ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. శివకేశవ ఆలయను కొదండ రామాలయం కోర గట్టు ఆంజనేయ స్వామి ఆలయ పండితులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడితే హిందూ బంధువులు అందరూ ఏకమై దోషులను శిక్షిస్తామన్నారు. దేవాలయాలలో రాజ కీయ ప్రసక్తి అన్య మతస్తుల అధికారము చలామణి కాకూడదని హెచ్చరించారు. తదనంతరము శ్రీ వెంకటేశ్వర స్వామికి పంచా మృత అభిషేకము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్యాల రాము, అశోక్ శర్మ, రాచర్ల గణేష్, బండ ప్రసాద్, రవి, వెంకటేశం, సూరిబాబు, ఉపేందర్, పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు



ప్రజాపక్షం/జమ్మికుంట:భగత్‌సింగ్ 117వ జయంతి సంద ర్భంగా శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల నాయకులు మాదారపు రత్నాకర్ గౌడ్, లద్దునూరి విష్ణుల ఆధ్వర్యంలో స్థానిక సాయిరాం డిగ్రీ కళాశాలలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. దైర్యానికి , దేశభక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరా నికి భగత్‌సింగ్ ఒక స్పూర్తిగా నిలిచాడన్నారు. సామ్రాజ్యవాద బ్రిటీష్ పాలకులపై ఉద్యమాన్ని మహోద్యమంలా సాగించాడ న్నారు. హిందూస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీని స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడన్నారు. నేటి యువత ఆయన స్పూర్తిగా భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావలని పిలుపుని చ్చారు. కార్యక్రమంలో నాయకులు మోరి నితీష్, పాషా, ధనుంజ న్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థుల సృజనాత్మకతకు హాకథాన్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయి



ప్రజాపక్షం/రామగిరి: విద్యా ర్థుల సృజనాత్మకతను వెలికితీ యడానికి ఈ హాకథన్ పోటీలు ఎంతగానో ఉపయో గపడతాయని మంథని జేఎ న్టీయూ ప్రిన్సిపల్ చెరుకు శ్రీరెడ్డి అన్నారు.గత రెండు రోజులుగా మంథని జెఎన్టియు ఇంజనీ రింగ్ కళాశాలలో జరుగుతున్న హాకథాన్ పోటీలు శనివారం విజ యవంతంగా ముగిశాయి. ఇట్టి పోటీల్లో కళాశాలకు చెందిన 84 మంది విద్యార్థులు 14 గ్రూపులుగా విడిపోయి తమ ప్రాజెక్టులకు సంబంధించిన ఆలోచనలను జ్యూరీలకు వివరించారు. 20 గంటల పాటు ఏకదాటిగా సాగిన పోటీల్లో విద్యార్థులు ప్రాజెక్టులకు సంబం దించిన విలువైన ఆలోచనలను వెల్లడించారు. జాతీయ స్థాయిలో జరిగే స్మార్ట్ ఇండియా హాకథాన్ పోటీలకు సన్నద్ధం కావడానికి, విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఇది ఎంత గానో ఉపయోగపడుతుందని ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యా ర్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాలను పెంపొందించుకో వాలని పిలుపునిచ్చారు. ఎస్బిఓసి డాక్టర్లు తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జ్యూరీలుగా కె శ్రీనివాస్‌రావ్, జి శ్రీధర్, వంశీకృష్ణ, రాజు, మహిపాల్, రంజిత్, విద్యార్థుల సమన్వయక ర్తలు సందీప్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ముందస్తు బతుకమ్మ సంబరాలు..

**ప్రజాపక్షం/ఖానాపూర్** :ఖానాపూర్ మండలంలోని గోసంపల్లె బ్రిలియంట్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులు,టీచర్లు ఎంతో సంబరంగా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగింది.పాఠశాలలో దసరా సెలవులకు ముందుగా సంప్రదాయాన్ని పాటిస్తూ తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేలా ఈ కార్యక్రమాలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగమొగిలి,పాఠశాలటీచర్లుపాల్గొన్నారు.

## నవరాత్రోత్సవాలకు నిబంధనలు పాటించాలి

**ప్రజాపక్షం/గంగాధర**:గంగాధర మండలంలో దసరా, దుర్గాదేవి నవరాత్రిఉత్సవాలను నిర్వహించే నిర్వాహకులు పోలీసు నిబంధనలు పాటించాలని గంగాధర ఎస్సై నరేందర్‌రెడ్డి సూచించారు. మండలంలో దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఈ నెల 29 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు గంగాధర పోలీస్ స్టేషన్‌లో పర్మిషన్ పత్రాలు అందుబాటులో ఉంటాయన్నారు.



## రేబిస్ వ్యాధిపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి** : అంతర్జాతీయ రేబిస్ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున ప్రాంతీయ పశు వైద్యశాల పెద్దపెల్లి నందు పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేయడం జరిగినది. అంతేకాకుండా జిల్లాలోని పశు వైద్యశాలలందు కుక్కలకు రేబిస్ టీకాలు వేయడంతో పాటు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సరస్వతి శిశు మందిర్ పెద్దపల్లి పాఠశాల పిల్లలకు రేబిస్ వ్యాధి గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా పశు వైద్య & పశు సంవర్ధక శాఖ అధికారి డా.శంకర్, జిల్లాఆరోగ్య శాఖఅధికారిడా.ప్రమోద్ కుమార్, సహాయ సంచాలకులు డా. వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానానికి రూ.లక్ష విరాళం



**ప్రజా పక్షం /వేములవాడ :** వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారికి హైదరాబాద్ మహానగరానికి చెందిన కంచిభట్ల మార్కండేయ శాస్త్రి జయప్రద దంపతులు భక్తి భావంతో లక్ష రూపాయలను స్వామి వారి నిత్య అన్నదానానికి సమర్పించారు. ముందుగా స్వామివారిని దర్శించుకున్నారు. తరువాత ఆలయ ఈవో వినోద్ రెడ్డికి చెక్కును అందజేశారు. వారిని అర్చకులు ఆశీర్వదించారు.

# భగత్ సింగ్ త్యాగం స్మరణీయం



**ప్రజా పక్షం /వేములవాడ టౌన్:** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన యువకిశోరం, భారతమాత స్వేచ్ఛ కోసం ఉరికంబాన్ని ఆనందంగా ముద్దాడిన వీరతేజం, ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ భారతీయుల గుండెల్లో స్వాతంత్ర్య కాంక్షను రగిలించిన సింహ నినాదం, "**నన్ను చంపగలరు కానీ నా ఆలోచనలను చంపలేరు**" అంటూ ఆంగ్లేయుల గుండెల్లో భయాన్ని పుట్టించిన విప్లవ కెరటం షహీద్ భగత్ సింగ్ 117వ, జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించ నైనది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ విప్లవం అంటే త్యాగం. త్యాగానికి కూడా పరిధి ఉంటుంది కానీ భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం 14 ఏళ్ల వయస్సులోనే జైలు జీవితం గడపాడని, విప్లవ వీరుడుగా 24 సంవత్సరాల యవ్వన ప్రాయంలోనే అమరుడయ్యాడని, తెల్ల దొరల గుండెల్లో సింహస్వప్నం గా నిలిచాడని, బ్రిటిష్ ప్రభుత్వం భగత్ సింగ్ లాంటి విప్లవకారులను అణచి వేయడానికి వ్యూహం పన్నిందని, ఒక చట్టాన్ని తీసుకురావడం ద్వారా విప్లవకారులను అణిచి వేసేందుకు ప్రత్యేక శాసనం కింద చట్టాన్ని ఆమోదించాలని భావించిందని, అయితే సమావేశాల సమయంలో భగత్ సింగ్ ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ బాంబు విసిరాడని అయితే బాంబు పేలుడు కారణంగా ఏ ఒక్కరు మరణించడం గాని గాయపడడం గాని జరగలేదని, అనంతరం తాము ఉద్దేశపూర్వకంగానే ఈ పేలుడుకు వ్యూహం పన్నామని భగత్ సింగ్ మరో విప్లవకారుడు దత్ అంగీకరించారని, వీరిని బ్రిటిష్ ప్రభుత్వం జీవితకాల దేశ బహిష్కరణ చేసిందని, పోలీస్ అధికారిని కాల్చి చంపడం, అసెంబ్లీలో బాంబు పేల్చడం ఈ రెండు సంఘటనలపై పూర్తి విచారణ జరిపి 1931 మార్చి 23 న, భగత్ సింగ్ ని అతని అనుచరులను బ్రిటిష్ వారు లాహోర్ లో ఉరితీశారని, ఉరి తీసే సమయంలో జైలు లోపల నుంచి ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూభగత్‌సింగ్‌నినదించాడని,నేటికీభగత్‌సింగ్‌త్యాగంస్మరణీయం అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీ నారాయణ,సావనపెల్లి కళావతి ,లిక్కిడి మంజుల మరియు విద్యార్థులుపాల్గొన్నారు

## పంట భూముల్లో ఫ్యాక్టరీ నిర్మాణం తగదు..



**ప్రజాపక్షం/దిలావర్పూర్** :పచ్చని పంట పొలాల్లో ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టడం తగదని రిటైర్డ్ హార్టికల్చర్ కమిషనర్ వెంకట్ రాంరెడ్డి అన్నారు.తన వ్యవసాయ క్షేత్రంలో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఇథనాల్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు ఆయనకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని దిలావర్‌పూర్,గుండంపల్లి గ్రామాల మధ్య నిర్మిస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీ వల్ల అనేక దుష్పరిమాణాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.ఫ్యాక్టరీలను బీడు భూముల్లో ఏర్పాటు చేయాలి కాని వ్యవసాయ పంట భూముల్లో ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరి కాదన్నారు.నిరావధిక దీక్ష చేస్తున్న రైతులకు సంఘీభావం దిలావర్‌పూర్ మండల కేంద్రంలో గత 68 రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న రైతులు,ఇత్తనాలు వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,న్యాయవాది మల్లారెడ్డి దీక్షా శిబిరంలో వారికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇథనాల్ ఫ్యాక్టరీని పచ్చని పంట భూముల నుండి తరలించేవరకు పోరాటం చేస్తున్న రైతులకు,పోరాట కమిటీకి అందుబాటులో ఉంటూ అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు.గత సంవత్సర కాలంగా పోరాటం చేయడం రైతుల పోరాట ప్రతిమకు నిదర్శమని అన్నారు.పవర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల రేడియేషన్ కారణంగా మానవుల మనుగడ అతలాకుతలంఅవుతుందనిఆవేదన వ్యక్తం చేశారు.రైతులు అన్ని ఆధారాలతో ఫ్యాక్టరీ నిర్మాణం సరి కాదని అధికారులకు విన్నవించిన అధికారులు పట్టించుకోవడంలేదని,ఫ్యాక్టరీ వారకి సహకరించడం సరికాదని తెలిపార.ఇకనైనా ఉద్యమకారులు,రైతుల ఆవేదనను అర్థం చేసుకొని ఫ్యాక్టరీని ఈ ప్రాంతం నుంచి తరలించాలని సూచించారు.

## చోరీకి గురైన గ్రామ దేవతా విగ్రహం




**ప్రజాపక్షం /రామగిరి** : గ్రామంలోని పాడి పంటలను ప్రజలను సుభిక్షంగా ఉండేలా ఎల్లవేళలా కాపాడే గ్రామ దేవత విగ్రహాన్ని ఎత్తుకెల్లాడం శోచనీయమని ఆ గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. మండలంలోని జూలపల్లి గ్రామస్తులు కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గ్రామంలో బొడ్రాయి శిల, భూలక్ష్మి విగ్రహాలను ఏర్పాటు చేసి శతాబ్దానికి పైగా కాలమవుతున్నప్పటికి ఇప్పటికి గ్రామ దేవత విగ్రహాన్ని ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకోలేదాన్నారు. గ్రామ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా గ్రామ దేవత విగ్రహాన్ని అవమానపర్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా గ్రామంలో గ్రామ దేవతల ఆలయాలు ఉన్నాయని రాబోవు కాలంలో ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.ఇది ఆకతాయిల పనా లేక ఎవరైనా కావాలని చేసిన పనా ఇంకేమైనా కారణాలు ఉన్నాయా దీనిపై కమాన్ పూర్ పోలీసులు పరిశోధన చేసి ఈ సంఘటనకు కారకులైన వారిని గుర్తించి చట్ట రీత్యా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరలోనే గ్రామంలో కుల సంఘాల పెద్దలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ముఖ్యలతో రాజకీయాలకు అతీతంగా ఒక ప్రత్యేక సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటామని వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో జూలపల్లి గ్రామ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పోలుదాసరి సాయి కుమార్, బొమ్మగాని అనిల్ గౌడ్, బర్ల సదానందం, ఇరుగురాల తిరుపతి, ఇరుగురాల కుమార్ లు పాల్గొన్నారు.

## ఖానా'పుర' పాలికలో సమస్య పరిష్కారానికి సహకరించాలి..

**ప్రజాపక్షం/ఖానాపూర్** :ఖానాపూర్ పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం రోజున సాధారణ సర్వసభ్య నిర్వహించడం జరిగింది.ఈ సభకు అధ్యక్షతగా వహించిన మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం మాట్లాడుతూ,పట్టణంలోని ఉద్యానవనం మున్సిపాలిటీ పార్కులో ఏపుగా పెరిగిన మొక్కలను డజైన్ గ్రాస్ కటింగ్ చేయించుటకు , పురపాలక డంపింగ్ యార్డ్ లో నిండినటువంటి తడి చెత్తను పొడ చెత్తను వేరుచేసి ఆలా వేరు చేసిన పొడి చెత్తను అమ్మగా వచ్చే డబ్బులను మున్సిపాలిటీ అభివృద్ధికి ఉపాయోగిస్తున్నామని,ఇట్టి అభివృద్ధి పనులకు పురపాలిక ప్రజలందరు సంహకరించాలని , ఈ సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయ్యడం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్,కౌన్సిలర్స్ కారింగులసంకీర్తనసుమన్,జాన్నారపువిజయలక్ష్మి శంకర్ ,నాయినిస్రవంతి,సంతోష్,పరిమిలతసురేష్,కిషోర్ నా యక్అబ్దుల్ఖలీల్,కుర్మాశ్రీనివాస్,కో ఆప్షన్ సభ్యులు బండారి కిషోర్,మున్సిపల్ కమిషనర్ మనోహర్,మున్సిపాలిటీ అధికారులు సిబ్బందిపాల్గొన్నారు.

## మహిళా,శిశు సంక్షేమ శాఖ నుండి దివ్యాంగుల శాఖను వేరు చేయాలి



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్** :నిర్మల్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మహిళా,శిశు సంక్షేమ,వయో వృద్ధుల,వికలాంగుల కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారదకు నిర్మల్ డీసీసీ అధ్యక్షులకు శనివారం నిర్మల్ లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షుడు సాక్ పెల్లి సురేందర్,మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వములో దేశంలో ఎక్కడ లేని విధంగా మా వికలాంగుల శాఖలను మహిళా సంక్షేమ శాఖలో కలిపి అన్యాయం చేసిందని దీంతో అనేక సంక్షేమ పథకాలు,రాష్ట్ర బడ్జెట్ నిరుపయోగంగా మారుతున్నాయని అన్నారు.జిల్లా అధ్యక్షుడు ఇసాక్ అలీ మాట్లాడుతూ మహిళా,శిశు సంక్షేమ శాఖ నుండి వికలాంగుల శాఖను వేరు చేయాలని తెలిపారు.

## స్వచ్ఛతా హీ సేవలో పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/శంకరపట్నం**:శంకరపట్నం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆద్వర్యంలో వైద్య సిబ్బంది మండలంలోని పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారి బ్లడ్ శాంపిల్స్ తీసుకుని వైద్య పరీక్షల నిమిత్తం పంపించారు. వరల్డ్ హార్ట్ డే సంధర్భంగా గుండె సంబంధిత వ్యాధులు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సీడ్స్‌బాల్ తయారీ



**ప్రజాపక్షం/వీణవంక**:వాసవి క్లబ్, వాసవి క్లబ్ క్వీన్స్ వనితల సంయుక్త ఆద్వర్యంలో వీణవంకలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధ్యార్థుల చేత సీడ్‌బాల్స్ తయారు చేయించారు. దాదాపు 20200 సీడ్‌బాల్స్ తయారు చేశారు. మర్రి, రావి, పెసర, శనగ విత్తనాలను పొందుపరిచి సీడ్‌బాల్స్ తయారు చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించడానికి చెట్ల పెంపకానికి సీడ్‌బాల్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజిరెడ్డి, గ్రంథ పాలకుడు ఎన్.రామ్మోహన్, అధ్యాపకులు భాస్కర్, కత్తెరశాల, రవీందర్, జైపాల్ రెడ్డి, శోభన్‌బాబు, స్వప్న, సుమలత, కరుణ, కల్పన, శైలజతో పాటు బోధనేతర సిబ్బంది జమీల్, రాజశేఖర్‌తో పాటు వాసవి క్లబ్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు వనిత, వాసవి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు వనిత, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంతిమయాత్రలో కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ముత్తారం** : ఉమ్మడి ముత్తారం మండలంలోని లద్నాపూర్ గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ తండ్రి బర్ల శంకరయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. బర్ల శంకరయ్య మృతి చెందారని వార్త విన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు,ముత్తారం మండల మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తో పాటు కాంగ్రెస్ నాయకులు మృతుడి కుటుంబాన్ని శ నివారం పరామర్శించి మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుడి శంకర్ అంత్యక్రియల కార్యక్రమాల్లో సదానందం, బాలాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం కాంగ్రెస్‌పార్టీనాయకులు,కార్యకర్తలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుని మృతి

ప్రజాపక్షం/రామగిరి:రామగిరి మండలం రత్నాపూర్ యూపిఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రాదండి. సదయ్య శనివారం మృతి చెందాడు. ఎస్.జి.టి ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న సదయ్య, గత జూలైలో మంథని మండలం పోతారం పాఠశాల నుండి రత్నాపూర్ పాఠశాలకు బదిలీపై వచ్చారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురైన ఇతను చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇతని అంత్యక్రియలు గోదావరిఖనిలో జరిగగా, స్థానిక హెచ్.ఎం బుర్రి శ్యామ్ అంత్యక్రియలలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుని మృతికి తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ ఉపసర్పంచ్ దుబ్బాకసత్య రెడ్డి,మాజీఎంపీటీసీ ధర్ముల .రా జసంపాత్,మాజీ పాఠశాల చైర్మన్ నగునూరి శ్రీనివాస్ గౌడ్ సంతాపం వెలబుచ్చారు.

## గ్రామాలలో పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవు

ప్రజాపక్షం/రామగిరి : గ్రామాలలో పారిశుద్ధ్యం లోపిస్తే చర్యలు తప్పవని మంథని డివిజనల్ పంచాయతీ అధికారి(డివిపీఓ) కొమ్మెర. సతీష్ అన్నారు.రామగిరి మండలం ముస్త్యాల గ్రామపంచాయతీలో శనివారం ఆయన ఆకస్మికంగా పర్యటించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులనుపరిశీలించారు.నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని, ఎస్.డబ్ల్యూ.ఎంషెడ్‌లో సెగ్రిగేషను ప్రక్రియ జరిగి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాలన్నారు. ప్లాస్టిక్ లేదా డ్రైవ్ వేస్ట్ ను అమ్మి అట్టి రొక్కమును గ్రామపంచాయతీ ఖాతా యందు జమచేయవలన్నారు.ఇంటి పన్ను వసూలు అక్టోబర్ 15 లోపు 100% పూర్తిచేసి గ్రామ పంచాయతీ ఖాతాలో జమ చేయవలసిన దిగా ఆదేశించినారు. బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు. ఇట్టి ఆదేశాల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించినవో తగు చర్యలు గైకొనబడునని ఆదేశించారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి ఆయేషా ఉన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



ప్రజాపక్షం/గొల్లపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలోని నిరుపేదలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మంజూరైనా సియం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏఎంసి చైర్మన్ భీమా సంతోష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బేరా కిషోర్, సిద్దెంకి రమేష్, కల్లెం రాజన్న, బండి దేవేందర్, లంబ లస్మయ్య, బండారి గంగాధర్, పడాల గంగారెడ్డి, ముత్యాల గంగన్న, యూత్ నాయకులు మహేష్, గణేష్ పాల్గొన్నారు.

## బాలికల చదువు పట్ల సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలి



ప్రజాపక్షం/సుల్తానాబాద్ : కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే విద్యార్థినులు రాబోయే 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,సుల్తానాబాద్ భూపతి పూర్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. పాఠశాల అడాప్షన్ ప్రోగ్రాం లో భాగంగా ప్రీతి పల్లెపాటి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘువంశీ మెషిన్స్ టూల్స్ ప్రైవేట్ లిమిటెడ్ , తెలంగాణ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ , ప్రాజెక్టు మేనేజర్ మెర్సీ మేరీ ఆధ్వర్యంలో కేజీబీవీలో నూతనంగా నిర్మించిన రూ.7 లక్షల విలువైన 10 అదనపు టాయిలెట్లను కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,బాలికలకు అవసరమైన ఇతర సదుపాయాల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటామని, రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ప్రతి విద్యార్థిని మెరుగైన ప్రదర్శన కనబడుచాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మంచి మార్కులతో పాస్ కావాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. కేజీబీవీలలో విద్యార్థులకు ఎప్పటికప్పుడు అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, పాఠశాల అడాప్షన్ కార్యక్రమంలో భాగంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికల సౌకర్యార్థం 10 అదనపు టాయిలెట్లను నెలన్నర క్రితం ప్రారంభించి పూర్తి చేశామని అన్నారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదివే బాలికలు అందుబాటులో ఉన్న సౌకర్యాలు వినియోగించుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, తల్లిదండ్రులు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రీతి పల్లెపాటి,తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్, ప్రాజెక్టు మేనేజర్ మెర్సి మేరీ, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీనియర్ మేనేజర్ మహేష్ కుమార్, జెండర్ అండ్ ఈక్విటీ కోఆర్డినేటర్ కవిత, స్పెషల్ ఆఫీసర్ స్వప్న ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఆరోగ్యంగా ఎదగడం ముఖ్యం



ప్రజాపక్షం / గొల్లపల్లి : మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లాలో ని గొల్లపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గొల్లపల్లి సెక్టార్ ఇబ్రహీంనగర్ సెక్టార్ పరిధిలోని సివియర్ ఆ క్యూట్ మాల్ న్యూట్రిషన్(ఎస్ఏఎం) మాడే ట్రీ అక్యూట్ మాల్ న్యూట్రిషన్ (ఎంఏఎం) తక్కువ బరువు గల పిల్లలకు వైద్యాధికారి నరేష్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఎత్తుకు తగ్గ బరువు, వయస్సుకు తగ్గ బరువులేని పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ ఎస్ఎఎం, ఎంఎఎం పిల్లలు తరుచుగా అనారోగ్యాలకు గురవుతారని అన్నారు. కాబట్టి వాళ్లపైన ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి అంగన్వాడీ కేంద్రంలో పిల్లల బరువులు ఎత్తులు చూయించి అంగన్వాడీ పాఠశాల పిల్లలు వారి యొక్కపెరుగుదల ఆరోగ్యం కొరకు అంగన్వాడీ సెంటర్‌లో అందిస్తున్న పౌష్టికాహారం గుడ్లు, పాలు, బాలామృతం, బాలామృతం ప్లేస్ పిల్లలకు నిత్యం అందించాలని పౌష్టికాహారం తీసుకున్నప్పుడే పిల్లల యొక్క పెరుగుదల బలంగా పిల్లలు ఉంటారని పౌష్టిహారం పిల్లల యొక్క తల్లిదండ్రులు కూడా తీసుకోవాలని ఆరోగ్యంగా బాగుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో వీరలక్ష్మి, వైద్యాధికారి నరేష్, సూపర్‌వైజర్లు జానకి, జ్యోతి, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ సిబ్బంది పల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను నాస్ పరీక్షకు సంసిద్ధులను చేయాలి



ప్రజాపక్షం / బుగ్గారం : జాతీయ సాధన సర్వే (నాస్) పరీక్షకు విద్యార్థులను సంసిద్ధులు చేయాలని జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్ సూచించారు. శనివారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయం సమావేశాల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాస్ పరీక్ష లక్ష్యంగా విద్యార్థుల సామర్థ్యాలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు అందరూ ఆశించిన అభ్యసన ఫలితాలను సాధించేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, సబ్జెక్టు రిసోర్స్‌పర్సన్లు విజయ్ కుమార్, సతీష్ రావు, రాజేష్, తిరుపతి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌పురుషోత్తం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుంగిపోయిన కెనాల్‌ను పరిశీలించిన ఎమ్మెల్సీ



ప్రజాపక్షం / బీర్‌పూర్ : జగిత్యాల జిల్లా బీర్‌పూర్ రోళ్ల వాగు మెయిన్ కెనాల్ కుంగిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శనివారం రోజున అధికారులు, నాయకులతో కలిసి ఎస్సారెస్పీ కెనాల్‌ను పరిశీలించి ఉన్నత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. స్పందించిన అధికారులు సోమవారం లోపు పనులు ప్రారంభించి మరమ్మత్తులు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్వాయి సింగిల్ విండో చైర్మన్ నవీన్ రావు, మాజీ ఎంపిపి మసర్తి రమేష్, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బల్మూరి లక్ష్మణ్ రావు, ఎంపిటిసిలు రంగు లక్ష్మణ్, ఆడెపు మల్లేశ్వరీ తిరుపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుడిసె జితేందర్‌యాదవ్, నాయకులు జోగిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చెరుపూరి సుభాష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## సౌండ్ సిస్టం బహూకరణ

ప్రజాపక్షం/ధర్మపురి :ధర్మపురిలోని బాలికల ఉన్నత పాఠశాలకు ధర్మపురికి చెందిన కీ.శే. గొల్లపల్లి వెంకట లక్ష్మి అంజయ్య జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం 50వేల రూ.లు విలువ గల డిజె సౌండ్ సిస్టంను బహుకరించారు .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దినేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు , గొల్లపల్లి రాజీ, గొల్లపల్లి గణేష్, సిధిస్, అతిథులు డాక్టర్ ఇందారపు రామకృష్ణ తదితరులు ఉన్నారు.

## డ్రైనేజీ పైనే డేలాల నిర్మాణం..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :నిర్మల్ పట్టణంలో పాత బస్టాండ్ నుండి చింతకుంట వాడ హనుమాన్ మందిర్ కి వెళ్లే రోడ్డులో డ్రైనేజిని పూర్తిగా ధ్వంసం చేసి షాపింగ్ నిర్మాణం చేసి అక్రమంగా కిరాయి లిస్తున్న,మున్సిపల్ అధికారులు చూసిచూనట్లు వదిలేస్తున్నారు.ఏ షాప్ అయినా పెట్టాలంటే అడ్వాన్స్ 50వేలు ఇచ్చి 3000 రూపాయలు నెలకు కిరాయి ఇవ్వాల్సిందే లేదంటే తొలగించాల్సిందే గతంలో టాకీస్ పక్కన ఉన్న ఖాళీ ప్లేస్ ని ఆక్రమించుకొని ఇలాంటి దందాలు కొనసాగిస్తున్నా మున్సిపల్ అధికారులు పట్టించకపోవడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ఇప్పటికైనా అ ధికారులు స్పందించి ఆ డ్రైనేజీ మీద ఉన్న షాపింగ్సను తొలగించి డ్రైనేజీ నీరు వెళ్లిపోయే విధంగా చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణా తరగతులు ప్రారంభం

ప్రజాపక్షం/గొల్లపల్లి : కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా గ్రామాల్లో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు తాగునీటి సరఫరాలో ఏర్పడేటువంటి సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించడానికి మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఆధ్వర్యంలో ఒక్కో గ్రామపంచాయతీ నుండి ఒకరిని లేదా ఇద్దరిని గ్రామం మంచినీటి సహాయకుడిగా ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా ఎంపిక చేసిన వారందరికి జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో వారికి శిక్షణ తరగతులు శుక్రవారం నుండి మంగళవారం వరకు నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ డిఈఈ రోహిత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలక్ట్రికల్, ప్లంబింగ్, వాటర్ క్వాలిటీ, హ్యాండ్ పంప్ మెకానిక్ నాలుగు అంశాల మీద నాలుగు రోజుల పాటు శిక్షణ ఇస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సాయిబాబా, మిషన్ భగీరథ ఇంట్రా డిఈఈ మురళి, గ్రిడ్ డిఈఈ రోహిత్, ఎంపిడివో రామ్ రెడ్డి, ఎంపివో సురేష్ రెడ్డి, ఏఈఈ లక్ష్మి ప్రసన్న గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/పిట్లం: పిట్లం మండలకేంద్రంలో శనివారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో రూ 2.30 కోట్ల రూపాయల నిధులతో నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్‌తో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవిద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం మరింత పటిష్టం చేస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్, విండో చైర్మెన్ నాగిరెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఎనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జొన్న మోహన్‌రెడ్డి, జుక్కల్ ప్రచా కమిటీ అధ్యక్షుడు బొడ్డ బాలరాజ్, స్థానిక మండల నాయకులు, ప్రజాప్రతినిదులు,నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి గ్రామంలోని జంబి ప్రాంతానికి వెళ్లే దారి మరమ్మత్తులకు నిధులు మంజూరు అయినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఇటీవలే మూడు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు వేముల కుర్తిలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు దసరా ఉత్సవాలు సమీపిస్తుండడంతో జంబి కొట్టే ప్రాంతానికి వెళ్లే దారి వర్షాలకు దెబ్బతినగా రోడ్డు సమస్యను నర్సింగరావు దృష్టికి తేగా మరమ్మత్తులకు 1లక్షా 50వేల రూ.ల నిధులు మంజూరు చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అందుకు సంబంధించి లక్షా 50వేల రూ.ల ప్రొసీడింగ్ కాపీని శనివారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎలా వెంకట్ రెడ్డిలు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగం గంగాధర్, కిసాన్ సెల్ మండల ప్రధాన కార్యదర్శి తరి రామానుజన్, , గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



ప్రజాపక్షం/జన్నారం : జన్నారం మండలంలోని బాదంపల్లి గ్రామంలో పత్తి, వరి పంటలను మండల వ్యవసాయాధికారి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరిలో సుడిదోమ మొగిపురుగు ఆకుముడత పురుగు తెగులు గమనించడం జరిగింది. సుడిదోమ నివారణకు బ్యుప్రోఫ్రీజిన్ 25 శాతం ఎస్‌సి 230మి.లీ/200 లీటర్ల లేదా పైమెట్రోజిన్ 50 శాతం డబ్లు జి 120 గ్రా॥ / 200 లీటర్ నీటికి పిచికారి చేయాలని అన్నారు. మొగి పురుగు ఆకు ముడత పురుగుల నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 ఎంఎల్/1 లీటర్ నీటిలో పిచికారి చేయాలని, మొదటిద శలో సింథటిక్ పరిథరాయిడ్స్ వాడడం వలన వరి, పత్తి తర్వాత దశలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల వ్యవసాయ అధికారి సంగీత, వ్యవసాయ విస్తరణ అధికారి త్రిసంధ్య, రైతులు లచ్చన్న, రాజన్న, కలవ్వ, తదితరులు పాల్గొన్నారు. ఫోటోరైటప్ : 28ఎంసిఐ09ఏ: విరాళాలు సేకరిస్తున్న నాయకులు

## వరద బాధితులకు విరాళాల సేకరణ

ప్రజాపక్షం/ దండేపల్లి : ఇటీవల భారీ వర్షాలతో ఆస్తినష్టం జరిగిన ఖమ్మం వరద ముంపు బాధితుల కోసం తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో శనివారం లక్షెట్టిపేట, దండేపల్లి మండలాల్లో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విరాళా ద్వారా సేకరించిన నగదును ఉద్యమ నిరుద్యోగ రాష్ట్ర కళాకారుల సంఘం ద్వారా ముఖ్యమంత్రికి అందజేయనున్నట్లు తెలిపారు. తెలంగాన ఉద్యమం కోసం అహర్నిశలు కష్టపడినా మాకు ప్రభుత్వం తగిన సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొండ గురి రాజు, ఆవునూరి సత్తయ్య, నరేష్, రమేష్, హరీష్, రాజేశ్వరి, దుర్గేష్, వెంకటేశులు పాల్గొన్నారు.

## పట్టుకున్నా.. ఫయిదా లేదా..?

ప్రజాపక్షం/కోటగిరి:అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటామని, వారిపై కేసులు నమోదు చేస్తామని ఒకవైపు అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో అది అమలుకు నోచుకోవడం లేదు. దీనికితోడు పట్టుకున్న ఇసుక అక్రమ రవాణాను వేలంవేయగాఅతితక్కువకువారికి చెందిన వారే స్వాధీనం చేసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిని నిజం చేసేలా పోతంగల్ మండలంలో ఇసుక అక్రమ రవాణాదారుల తీరుకు, అధికారుల తీరు కొనసాగుతుంది.తక్కువధరవచ్చిన ప్పుడువేలంను ఆపివేయాలిందని ప్రజలు అధికారుల తీరుపై విమర్శలు చేస్తున్నారు.దీంతో ఇసుకను పట్టుకోవడం, మళ్లీ వేలంలో ఆ ఇసుకను తక్కువ ధరకు వారికే అప్పచెప్పుతున్నారని ప్రజలు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు.

## బిసి సంక్షేమ కళాశాల హాస్టళ్ల సంఖ్య పెంచాలని వినతి



ప్రజాపక్షం/కరీంనగర్ టౌన్:నగరంలో ఉన్నటువంటి పోస్ట్ మెట్రిక్ హాస్టళ్ల సంఖ్యను పెంచుతూ విద్యార్థులకు ఎక్కువ సీట్లను కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో ఉన్న బిసి సంక్షేమ కాలేజీ హాస్టళ్లలో బాయ్స్ మూడు, గర్ల్స్ నాలుగు హాస్టళ్లలో విద్యార్థులకు సీట్లు సరిపోవడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు సీట్లు దొరకక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంబిఏ, ఎంసిఏ, ఇంజనీరింగ్, వివిధ కోర్సులు చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సరిపడా సీట్లు అందుబాటులో లేకపోవడం వల్ల వివిధ గ్రామాల నుంచి వస్తూ, పోవడం, ప్రైవేట్ హాస్టళ్లలో డబ్బులు పెట్టి ఉంటూ తల్లిదండ్రులపై భారం పడుతుందన్నారు. గర్ల్స్, బాయ్స్ హాస్టళ్ల సంఖ్యను పెంచాలని, అలాగే ఇప్పుడు ఉన్న సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, వాటికి వెంటనే పక్కా భవనాలను నిర్మించాలని కోరామన్నారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు చిగుర్ల శ్రీనివాస్, యువజన సంఘం ఉపాధ్యక్షుడు నల్లగోని శ్రీనివాస్, బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఉమా మహేశ్వర్, బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి మండలానికి ఒక బెస్ట్ స్కూల్ ఏర్పాటు చేస్తాం..

ప్రజాపక్షం/బైంసా :విద్యారంగాన్ని అభివృద్ధి పరచడమే తన ధ్యేయమని మండలానికి ఒక బెస్ట్ స్కూల్ ఎంపిక చేసి ఆ ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి పరుస్తామని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు.శుక్రవారం రాత్రి పట్టణంలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నియోజకవర్గంలో ఇటీవల ఉత్తమ అవార్డు పొందిన 45 మంది ఉపాధ్యాయులను,పదోన్నతి పొందిన 150 మంది ఉపాధ్యాయులను,కొత్తగా నియామకమైన ముగ్గురు మండల విద్యాధికారులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు నియోజకవర్గంలో విద్యను అభివృద్ధి పరచడమే తనధ్యేయమని అందులో భాగంగానే గత ఎనిమిది సంవత్సరాలుగా అనసూయ పవర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్ఎస్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి విద్యార్థులకు కోచింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.స్టడీ సర్కిల్ ద్వారా ఎందరో మంది ఉద్యోగాలు సాధించడం తనకు ఆనందంగా ఉందన్నారు.పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు.విద్యార్థులకు సంస్కారంతో కూడిన విద్యను అందించాల్సిందిగా సూచించారు. అదేవిధంగా ప్రముఖ వైద్యులు ఎమ్మెల్యే తనయుడు డాక్టర్





సతీష్ పవర్ మాట్లాడుతూ అనసూయ పవర్ ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. గురువులను గౌరవించడం మన సంస్కృతి అని అందులో భాగంగానే గత సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.సరస్వతీ క్షేత్రం మన ప్రాంతమైనందున విద్య పరంగా ముందుకెళ్లాలన్న లక్ష్యంతో అనసూయ పవార్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులతో పాటు,మండల విద్యాధికారులు,ఉపాధ్యాయ సంఘ నాయకులు,ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## రోడ్డు రవాణా భద్రతపై అవగాహన

ప్రజాపక్షం/సిర్పూర్ (టి) : సిర్పూర్ (టి)మండల కేంద్రంలో శనివారం తెలంగాణ రోడ్డు రవాణా సంస్థ ఆసిఫాబాద్ డిపో ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదసు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ డిపోకి చెందిన ఎడిసి సేఫ్టీ వార్డెన్ రేగుంట పోశం మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పిస్తూ ఆటోలలో, టాటా మ్యాజిక్‌లలో ప్రయాణించరాదని, ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా ధరించి ప్రయాణించాలని కోరారు. ఇండికేటర్లు సరైన పద్ధతిలో ఉపయోగించాలని , అతి వేగంగా ప్రయాణించకూడదని, ద్విచక్ర వాహనంపై ఇద్దరే తప్ప ముగ్గురు ప్రయాణించకూడదని, స్పీడ్ బ్రేకర్లను 50 అడుగుల దూరంలోనే గమనించి నిదానంగా వెళ్లాలని చెప్పారు. మన ఆర్‌టిసి బస్సు కన్నతల్లితో సమానమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన సమాజిక కార్యకర్త మొహమ్మద్ ఇఫ్తాత్ హుస్సేన్, మండలంలోని పలు గ్రామాలకు చెందిన వాహనదారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ఓదెల మల్లన్న చైర్మన్ పదవి యాదవులకే ఇవ్వాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి జిల్లాలోని ప్రసిద్ధి చెందిన ఓదెల మల్లికార్జున స్వామి చైర్మన్ పదవి తిరిగి యాదవులకే ఇవ్వాలని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కోరారు. ఈమేరకు మల్లన్న సన్నిధిలో ఆలయ చైర్మన్ మేకల మల్లేశంతో కలిసి అఖిల భారత యాదవ మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందనవేన రాజేందర్ యాదవ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు శనివారం వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి జిల్లాలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు శ్రీ భ్రమరాంబిక సహిత మల్లికార్జున మహాస్వామి దేవాలయం ప్రస్థానం మొదలైనప్పటి నుండి ఒకేసారి 2022 సంవత్సరంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ చైర్మన్, నలుగురికి డైరెక్టర్ పదవుల అవకాశం రావడం జరిగిందన్నారు. చైర్మన్ పదవి చేపట్టిన అనతి కాలంలోనే పాలకవర్గ సహకారంతో వీరభద్ర స్వామి గుడి, బంగారు పోచమ్మ గుడి, మదన పోచమ్మ గుడి, స్వామి వారి కోనేరులను నిర్మాణం చేసి ప్రారంభించుకోవడం మల్లేశం ఆధ్వర్యంలో జరిగిందని తెలిపారు. తిరిగి మరో మారు యాదవులకు చైర్మన్ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మారం తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, గొర్రెల పెంపకందారుల యూనియన్ మాజీ చైర్మన్ తమ్మడబోయిన ఓదెలు యాదవ్, కాల్వ శ్రీరాంపూర్ మండల యాదవ సంఘం అధ్యక్షులు గాజనవేణి సదయ్య యాదవ్, తాత రాజు యాదవ్, అసరి రమేష్ యాదవ్, విద్యార్థి సంఘ నాయకుడు కూకట్ల నవీన్ యాదవ్, డైరెక్టర్ మల్లేష్ యాదవ్, రామచంద్ర యాదవ్, సంపత్ యాదవ్, గట్టయ్య యాదవ్, గట్టు యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనకు కృషి

ప్రజాపక్షం/కరీంనగర్:రాష్ట్రంలో నిరుద్యోగులకు అండగా నిలవదానికి సేవకుడిగా పనిచేసేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్ జ్యోతిబా పూలే , ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్‌తో సమావేశం నిర్వహించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలపాలని కోరారు. గత 34 సంవత్సరాలుగా విద్యారంగంలో సేవలు అందించానని, రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు తప్పకుండా ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇప్పటి వరకు చాలా మంది నాయకులు రాజకీయ భవిష్యత్తు కోసం పనిచేశారని, కానీ తాను మాత్రం ఒక సేవకుడిగా పనిచేస్తానని పట్టభద్రులకు భరోసా ఇచ్చారు. తనను ఆదరిస్తే అండగా ఉంటానన్నారు.

## ఎఐఎస్‌బి ఇంచార్జిగా సన్నీగౌడ్

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఎఐఎస్‌బి) రాష్ట్ర కమిటీ సమావేశాన్ని శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మంచిర్యాల జిల్లా కార్యదర్శి కనుకుంట్ల సన్నీగౌడ్ పాల్గొని జిల్లాకు సంబంధించిన రిపోర్టు ప్రవేశపెట్టారు. తెలంగాణలో నూతన ప్రభుత్వం ఏర్పాడి పది నెలలు కావస్తున్న ఇప్పటికి విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని వసతి గృహాల్లో ప్రభుత్వ విద్యా సంస్థలు అనేక సమస్యలు ఉన్నాయని, అధికారులు, ప్రజా ప్రతినిధులు సైన చర్యలు తీసుకోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో తనను ఎఐఎస్‌బి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జిగా, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## జిఒ 25ను రద్దు చేయాలి

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జిఒఎంఎస్ నెం.25ను వెంటనే రద్దు చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జాక్టో కో చైర్మన్, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు తలండి లక్ష్మణ్ శనివారం ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జిఒఎంఎస్ నెం.25ను రద్దు చేసి తరగతికి ఒక టీచర్‌ను నియమించాలని అన్నారు. ఈ విషయంలో రాష్ట్ర విద్యాశాఖ తక్షణమేనిర్ణయంతీసుకోవాలనిలేనిపక్షంలోజాక్టో ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగావిద్యావ్యవస్థపైఉద్యమకార్యచరణప్రకటిస్తామని అన్నా రు.

## లాభాల వాటా హక్కును కల్పించిన ఘనత ఎఐటియుసి దే



ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : సింగరేణి వ్యాప్తంగా సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా హక్కును కల్పించిన ఘనత ఎఐటియుసి యూనియన్ మాత్రమే దక్కుతుందని బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, ఏరియా అధ్యక్షులు దొడ్డిపట్ల రవీందర్ అన్నారు. శనివారం ఆర్కే 7 గనిపై ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని దశల వారిగా ఎఐటియుసి చేసిన ఆందోళనలు కార్యక్రమాల ఫలితంగానే నేడు హక్కును సాధించుకున్నామని అన్నారు. కొత్తగూడెం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివ రావు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమారుకు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జైపూర్ పేపర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుడు బాలకృష్ణ చావుకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా సమాయ కార్యదర్శి తిరుపతి, కాంట్రాక్టు కార్మికులు శ్రీనివాస్, దిలిప్, విక్కీ, ఆదిత్య పాల్గొన్నారు.



## వేములవాడ కోర్టులో స్వచ్ఛభారత్

**ప్రజాపక్షం /వేములవాడ టౌన్:** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా శనివారం వేములవాడ కోర్టు పరిసరాలను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జూనియర్ సివిల్ జడ్జి కిరణ్మయి న్యాయవాదులు కోర్టు సిబ్బందితో కలిసి కోర్టు పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఎలాంటి వ్యాధులు రావని, కోర్టుకు ఎంతోమంది కేసుల నిమిత్తం రావడం జరుగుతుందని, చెత్తాచెదారాన్ని తొలగించడం జరిగిందని అన్నారు.

## మెగా లోక్ అదాలత్

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్ :** నేషనల్ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం వేములవాడ కోర్టులో 539 కేసులు పరిష్కారమయ్యాయని జూనియర్ సివిల్ జడ్జ్ కిరణ్మయి తెలిపారు. 100 రాజీ కాబడిన కేసులను, 439 పిటీ కేసులను పరిష్కరించడం జరిగిందని, రాజీయే రాజా మార్గమని ఆమె అన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, ఏపీపీ విక్రాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, తిరుమల్ గౌడ్, కిషోర్ రావు, నాగుల సంపత్, బొడ్డు ప్రశాంత్ కుమార్, గొంటి శంకర్, పంపరి శంకరయ్య, రేగుల రాజ్ కుమార్ ఉన్నారు.

## దోమకొండలో ఉచిత హెల్త్ క్యాంప్

**ప్రజాపక్షం/కామారెడ్డి ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలకేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. మండలకేంద్రంలోని గడికోట దుబ్బ బంగ్లాలో కామారెడ్డి శ్రీరామ్ ఆసుపత్రిలో ధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల్‌గౌడ్, ఇతర వైద్యులు వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ గైనకాలజిస్టు, రవళి, ఆర్థోపెడిక్స్ రాకేష్ మాట్లాడుతూ శ్రీరామ్ ఆసుపత్రి నుండి దోమకొండలో గండికోట ట్రస్టు దుబ్బ బంగ్లాలో ప్రజలందరికి చుట్టు పక్కల ఉన్న గ్రామాల ప్రజలందరికీ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. శిబిరంలో పాల్గొన్న వారికి కీళ్ళ నొప్పులు, మోకాళ్ళ నొప్పులు, కాళ్ళు చేతులు విరిగిన వారికి టెస్టులు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి సెల్ అధ్యక్షుడి నియామకం చెల్లదు

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడి నియామకం చెల్లదని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్ శనివారం ద్వారా ప్రకటన తెలిపారు. మండల అధ్యక్షుడు నియామకం జిల్లా అధ్యక్షుడికి మాత్రమే ఉంటుందని ప్రధాన కార్యదర్శికి ఎలాంటి హక్కులు ఉండవని పేర్కొన్నారు. త్వరలోనే మండల బిసి సెల్ కమిటీని ఏర్పాటు చేస్తామని వెంకటేష్ గౌడ్ తెలిపారు.

### వరదలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు..

# అవగాహన కలిగి ఉండాలి

### కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల



**ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ :** భారీ వర్షాల నేపథ్యంలో ఏర్పడే వరదలలో చెక్కుకున్న వారి ప్రాణ రక్షణ కొరకు చేపట్టవలసిన చర్యలపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల అన్నారు. శనివారం కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామ సమీపంలో గల ప్రాజెక్టు వద్ద ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం సభ్యులు వరదలో చిక్కకున్న వారిని రక్షించే అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా ప్రమాదవశాస్తు నీటిలో పడిన, వరదలలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు రక్షణ పద్ధతులు ప్రతీ ఒక్కరు తెలుసుకొని ఉండాలని అన్నారు. తోటి వారి ప్రాణాలు కాపాడటం బాధ్యత అని, ఈ బాధ్యతను నిర్వర్తించడానికి సాంకేతికంగా పాటించవలసిన రక్షణ పద్ధతులు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిరణ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్, సిఐ శ్రీనివాస్, ఎస్ఐ, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

* ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలోని రుద్రంగి మండలం యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో రుద్రంగి మండల కేంద్రంలో రెడ్డిస్ ఫంక్షన్ హాల్‌లో మెగా జాబ్ మేళా శనివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాబ్ మేళాకు జిల్లాతో పాటు హైదరాబాద్ వివిధ జిల్లాలకు చెందిన 12 ప్రయివేట్ కంపేనీలు రాగా, 375 మంది యువత వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఏర్పాటు చేసిన ఆయా సంస్థల స్టాల్స్‌ను సందర్శించారు. ఆయా సంస్థల్లో ఎందరికి ఉపాధి అవకాశాలు కల్పిస్తారు. ఉద్యోగం చేసేది ఎక్కడ చేసే పని ఏమిటి వేతనాలు ఎంత ఇస్తారు. వసతి సౌకర్యం కల్పిస్తారా తదితర అంశాలపై ఆరా తీశారు. అనంతరం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు ఈ తొమ్మిది నెలల్లో 40వేల ఉద్యోగాలు భర్తీ చేసిందని వెల్లడించారు. ఇక్కడ జిల్లా ఉపాధి కల్పన అధికారి రాఘవేందర్, ఆయా కంపేనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ ఆకస్మిక తనిఖీలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద నిర్మల్ జిల్లాలోని కాస్తూర్బా పాఠశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిర్మల్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము, జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు,వంటశాల,టాయిలెట్స్ తో పాటు బియ్యం,కూరగాయలు,ఇతర వంట సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థినులతో ఏకాతంగా మాట్లాడి వారికున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించి అధ్యాపకుల కొరత ఉందన్న విషయాన్ని విద్యార్థినులు మహిళా కమిషన్ దృష్టికి తీసుకొచ్చారు. అంతేకాకుండా కొన్ని రకాల సమస్యలు ఎదుర్కొంటున్నట్లు విద్యార్థినులు వివరించారు. విద్యార్థుల విన్నపాలకు సానుకూలంగా స్పందించిన చైర్‌పర్సన్ శారద తక్షణమే సమస్యలు పరిష్కరించాల్సిందిగా డీఈఓ ను ఆదేశించారు. మహిళల సమస్యలపై మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయాల్సిన నెంబర్లను క్లాస్ బోర్డ్‌పై రాసి మహిళలందరికి తెలియజేయాల్సిందిగా సూచించారు.

**విద్యార్థినికి మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ళ శారద ఉచిత వైద్య సాయం**

నిర్మల్ పట్టణంలో కసూర్బా గాంధీ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని అస్వస్థతతో బాధపడటం చూసి చలించిపోయిన చైర్‌పర్సన్ స్థానిక నిర్మల్ న్యూరో హాస్పటల్ డాక్టర్ నరసింహ రెడ్డికి విద్యార్థినికి వైద్యం సాయం అందించాల్సిందిగా కోరారు. ఆ విద్యార్థినికి వైద్యం పర్యవేక్షణ చూడాల్సిందిగా డీఈఓ,సంబంధిత ప్రధానోపాధ్యాయురాలిని ఆదేశించారు. మహిళా కమిషన్ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఇటివలే పలు గ్రామాల్లో మరణించిన బాధితకుటుంబాలను, అనారోగ్యం బారిన పడిన బాధితులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం పరామర్శించారు. ఈ మేరకు మల్లాపూర్ మండల జనం సాక్షి పత్రికా విలేకరి వుడుగుల గంగాధర్ తండ్రి మరణించగా, సాతారం గ్రామంలో స్వగృహానికి వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మండల కేంద్రంలోని మాట్ల అజయ్ అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురి మరణించగా, ఆకుతోట చిన్న గంగారాంలు మృతిచెందడంతో పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు. అలాగే సీనియర్ నాయకులు అల్లూరి ఆదిరెడ్డి తండ్రి అనారోగ్యంతో బాధపడుతుండగా, గజ్జి రాజారెడ్డి గల్ఫ్‌లో ప్రమాదంలో గాయపడి ఇంటికి వచ్చి చికిత్స పొందుతుండగా, పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మల్లాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు లింగస్వామి, నాయకులు ఏనుగు రాంరెడ్డి, డీలర్ మల్లయ్య, కాటిపెల్లి ఆదిరెడ్డి, సందిరెడ్డి శ్రీనివాస్, ముదాం శరత్ గౌడ్, బొడ్డు రాజేష్ బాబు, లక్ష్మణ్, నాగరాజు, సతీష్, కొంపెల్లి రాజు తదితరులు ఉన్నారు.



## మైనర్‌పై అత్యాచారం .. నిందితుడి అరెస్ట్

**ప్రజాపక్షం/ఆసిఫాబాద్ :** మైనర్ బాలికపై అత్యాచారం చేసిన ఘటనలో నిందితుడిని పట్టుకున్నట్లు సిఐ సతీష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ ఆసిఫాబాద్ మండలంలోని బూరుగూడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం మైనర్ బాధితురాలు ప్రభుత్వ స్కూల్ నుండి ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన బొమ్మెన సాగర్ మైనర్ బాధితురాలిని అడ్డగించి, ఆమెకి మాయమాటలు చెప్పి తన ఇంట్లోకి తీసుకొని పోయి అత్యాచారం చేసినట్లు తెలిపారు. ఈ విషయాన్ని బాధితురాలు తల్లిదండ్రులకు చెప్పగా బాధితురాలు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై సెక్షన్ 65 (1) బిఎన్ఎస్, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితుడిని శనివారం బూరుగూడ క్రాస్ రోడ్డు వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

**విద్యార్థులు ఆందోళన**

బూరుగూడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం మైనర్ బాలికలపై అత్యాచారం జరిగిన సంఘటన నేపథ్యంలో ఆ గ్రామ విద్యార్థులు ఆందోలన బాట చేపట్టారు. విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు శనివారం ఉదయం జాతీయ రహదారిపై చేరుకొని నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ విషయం తెలుసుకున్న సిఐ సతీష్ ఇతర పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థులకు సర్దిచెప్పారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/నిజాంసాగర్ :** నిజాంసాగర్ మండలంలోని తుంకిపల్లి గ్రామానికి చెందిన మెట్టు సంజీవులు(56) తండ్రి కాశయ్య అనే వ్యక్తి గాలీపూర్ అటవీ ప్రాంతంలో గల మిషన్ భగీరథ కాలువలో పడి చనిపోయినట్లు నిజాంసాగర్ ఎస్సై పేర్కొన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉండగా వారికి వివాహం కాగా చాలా రోజుల నుండి వీరు హైదరాబాద్‌లో ఉంటుండగా మృతుడు తుంకిపల్లిలోనే ఉంటున్నాడు. ఒంటరిగా జీవిస్తూ మద్యానికి బానిసై మృతిచెందినట్లు గుర్తించామని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని పరిశీలించి శవపంచనామా నిర్వహించి మృతుని భార్య విమల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెళ్ళడించారు.

## జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పిట్లం :** పిట్లం మండలకేంద్రంలో శనివారం కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయం ఆవరణలో రూ.2.30 కోట్ల రూపాయల నిధులతో నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణానికి జహిరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్‌తో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు శనివారం శంకుస్థాపణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిట్లం మండలకేంద్రంలో నూతన జూనియర్ కళాశాల భవన నిర్మాణంతో ఈ ప్రాంతంలోని గ్రామీణ విద్యార్థులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం మరింత పటిష్ఠం చేస్తుందని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్, విండో చైర్మెన్ నాగిరెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు ఎనుగండ్ల శ్రీనివాస్‌రెడ్డి, జొన్న మోహన్‌రెడ్డి, జుక్కల్ ప్రచా కమిటీ అధ్యక్షుడు బొడ్ల బాలరాజ్, స్థానిక మండల నాయకులు, ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/ఎడపల్లి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన పోటీల్లో ఎడపల్లి మండల కేంద్రం శివారులోని తెలంగాణ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ గంగాశంకర్ తెలిపారు. ఈ మేరకు కళాశాలలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న పి.రుచిత జానపద వ్యక్తిగత నృత్య విభాగంలో రెండో బహుమతిని సాధించింది. అలాగే పి.పూజ చిత్రలేఖనంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇద్దరు విద్యార్థులకు తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గంగా శంకర్, పాఠశాల, కళాశాల సిబ్బంది తదితరులు అభినందించి, వారిని సన్మానించారు.

# రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి




ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : వీధి కుక్కల కారణంగా వ్యాధి చెందే రేబిస్ వ్యాధి పట్ల ప్రజలందరు అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శని వారం అంతర్జాతీయ రాబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగా హన కార్యక్రమంలో జిల్లా పశుసంవ ర్థక శాఖ అధికారి శంకర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ, రేబిస్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలిని, పెంపుడు జంతువులకు సమయాను సారంగా తప్పనిసరిగా రేబిస్ వ్యాక్సినే షన్ చేయించాలని సూచించారు. కుక్క కలిచినప్పుడు వెంటనే రేబిస్ వ్యాక్సినేషన్ తప్పనిసరిగా తీసుకోవా లని ఆలస్యం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలు, గ్రామపం చాయితీల పరిధిలో రోజుకు 40 నుండి 50 వీధి కుక్కల వరకు సర్జరీ చేయడం జరుగుతుందని తెలిపారు. తద్వారా పునరుత్ప త్తిని నియంత్రించవచ్చని, వీధి కుక్కల సమాచారాన్ని సంబం ధిత అధికారులకు తెలియజేసిన ట్లయితే తగు చర్యలు తీసుకో వడం జరుగుతుందని తెలి పారు. పెంపుడు జంతువుల యజమా నులు వారి కుక్కలు, పిల్లల వివరాలు మున్సిపాలిటీ, గ్రామపంచాయితీ కార్యాలయంలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ప్రతి సంవ త్సరం సకాలంలో వ్యాధి నివారణ టీకాలు వేసుకోవాలని తెలిపారు.

# హైడ్రాపై వదంతులు నమ్మొద్దు

## పద్మావతి, మున్సిపల్ చైర్ పర్సన్



ప్రజాపక్షం/బోధన్ : హైడ్రాపై వచ్చే వదంతులు నమ్మొదని నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణ మున్సి పల్ చైర్ పర్సన్ తూము పద్మావతిశరత్ రెడ్డి లు అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన జన రల్ బాడి సమావేశం సాఫీగా సాగింది. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి శరత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ సమావేశంలో సభ్యులు హైడ్రా విష యంలో పట్టణ ప్రజలు భయాందోళనకు గుర వుతున్నారని, ఈ అంశంపై మున్సిపల్ ఛైర్ పర్సన్ స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతో సభ్యులు లేవనెత్తిన అంశంపై పట్టణ ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురి కావద్దని, హైడ్రా లాంటి సర్వేలు అలాంటివి బోధన్ పట్టణంలో జరగలేదని స్పష్టం చేశారు. సమావేశంలో ప్రవేశ పెట్టిన పలు ఎజెండా అంశాలను సర్వ సభ్య సమావేశం ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు, అధికా రులు సిబ్బంది పాల్గొన్నారు.

# అడ్డగోలు వాగ్దానాలతో మోసం చేయలేదు

## గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ



ప్రజాపక్షం/మంచిర్యాల : అడ్డగోలు వాగ్దానా లతో మీ వద్దకు వచ్చే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆశా వాహులు పట్టభద్రులను మోసం చేయలేదని గురుదక్షిణ వర్కింగ్ ప్రెసిడెంట్ మద్ది పద్మ పేర్కొ న్నారు. శనివారం మంచిర్యాలలో విలేకరులతో మాట్లాడుతూ, ప్రైవేటు గురువులంతా కలిసి తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వంతో కొట్లాడి గురువుల సంక్షేమం కోసం పని చేస్తానని అడ్డగోలు వాగ్దానాలు చేసేవారిని నమ్మవద్దని తెలి పారు. తమ యాజమాన్యాలకు, ట్రస్మా కమిటీలకు, కమిటీ సభ్యులకు ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం రెండో శనివారం, దసరా సెల వులు, ప్రతి నెల వేతనాలు ఇవ్వండనే ధైర్యం లేదని విమర్శించారు. ప్రభుత్వంతో కొట్లాడి తమకేదో న్యాయం, ధర్మం, సంక్షేమం చేస్తాని కల్లబొల్లి మాటలు చెబితే నమ్మదానికి పట్టభద్రులు, ప్రైవేటు ఉపాధ్యా యులు సిద్ధంగా లేరని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రైవేటు ఉపాధ్యా యులకు న్యాయం జరిగేలా తమ డిమాండ్లను, వేతనాలు, ప్రభుత్వ సెలవులు విషయంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు అమ లుపరిచేలా నియమం తీసుకువస్తే అప్పుడు వారికి మద్దతు ఇస్తామని తెలిపారు.

# కుక్కకాటు పట్ల నిర్లక్ష్యం వద్దు

## డా.వెంకటేష్



ప్రజాపక్షం/ఎడపల్లి : కుక్కకాటుకు నిర్లక్ష్యం ప్రదర్శించ కుండా సత్వరంగా వైద్య చికిత్సలు చేయించాలని, అశ్రద్ధ చేస్తే ప్రాణాంతకంగా మారుతుందని ఎడపల్లి ఆయుష్ డాక్టర్ వెంకటేష్ తెలిపారు. శనివారం వరల్డ్ రేబీస్ దినోత్స వంలో భాగంగా ఎడపల్లిలో ప్రజలకు అవగాహన కార్యక్ర మంతో పాటు ర్యాలీ నిర్వహించారు. అనంతరం వెంకటేష్ మాట్లాడుతూ.. కుక్కకాటుకు గురైన తరువాత తీసుకోవా ల్సిన చర్యలు, జాగ్రతలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పిం చుకోవడం ద్వారా ప్రాణహాని నుంచి బయట పడవచ్చు న్నారు. చిన్నారులు, వృద్ధులు, కుక్కాటుకు బారిన అధి కంగా పడుతున్నారన్నారు. కుక్క కరిచిన గాయంపై వెంటనే 20నిమిషాల పాటు సబ్బుతో శుభ్రం చేయాల న్నారు. కరిచిన ప్రదేశంలో గాయంపై కట్టు, కుట్లు వేయరా దన్నారు. కుక్క కరిచిన వెంటనే ఒక డోసు, మూడోరోజు మరో డోసు, ఏడో రోజు మూడో డోసు, 21వ రోజు నాలుగో డోసు ఏఆర్వే వ్యాక్సిన్ వేయించుకోవాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా మెడ, భుజం, ముఖంపై కుక్క కరిస్తే వ్యాక్సిన్‌తో పాటు వారంలోపు ఇమ్యు నో గ్లోబు లిన్ ఇంజక్షన్ తీసుకోవాలన్నారు. ఈ జాగ్రతలు పాటించ కపోతే మూడు నెలల్లోపు ప్రాణాంతక ర్యాబిస్‌కి గురవుతా రన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్ వెంకటేష్, సూపర్ వైజర్ లు దేవేందర్, రాజేశ్వర్, పావని, జీవమ్మ, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలిపిస్తే మీ సేవకుడిగా పనిచేస్తా

## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి



ప్రజాపక్షం/మంచిర్యాల : డబ్బులు, ఆస్తులు సంపాదించుకోవడానికి రాజకీయా ల్లోకి తాను రావడం లేదని రాష్ట్రంలో నిరుద్యోగు లకు అండగా నిలువడానికి, సేవకుడిగా పని చేసేందుకు మాత్రమే పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉంటున్నట్లు కరీంనగర్, ఆది లాబాద్, మెదక్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వి.నరేం దర్ రెడ్డి అన్నారు. మంచిర్యాలలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ సారి జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతుగా నిలిచి పట్టభద్రులు ఓట్లు వేసి గెలి పిస్తే సేవకుడిగా పని చేస్తానని హామీ ఇచ్చారు. గత 34 సంవత్సరా లుగా విద్యారంగంలో సేవలు అందించానని రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తయిన వారు తప్పకుండా ఓట్లు హక్కు నమోదు చేసుకుని ఆ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 30 నుండి నెల రోజుల పాటు ఆన్‌లైన్‌లో దరఖా స్తులు చేసుకోవాలని కోరారు. 2021కి ముందు డిగ్రీ పూర్తయిన వారు అర్హులు అని, ఇప్పటికి హెచ్‌ఎంలు పదోన్నతులు లేక 18 సంవత్స రాలు హెచ్‌ఎంలుగా ఉన్నారని మండల విద్యా అధికారుల ఖాళీలు భర్తీ చేయకపోవడం సమస్య మరింత జఠిలం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు చాలా మంది నాయకులు రాజకీయ భవిష్యత్ కోసం పని చేశారని కానీ తాను మాత్రం ఒక సేవకుడిలాగా పని చేస్తానని పట్టభద్రులకు భరోసా ఇచ్చారు.

# కారు, ఆటో ఢీ.. పలువురికి గాయాలు

ప్రజాపక్షం/ఎడపల్లి : ఎడపల్లి మండల కేంద్రంలో బోధన్‌నిజామాబాద్ ప్రధాన రహ దారిపై శనివారం కారును ఆటో ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బోధన్ నుంచి నిజా మాబాద్ వైపు వెళ్తున్న కారుకు ఎడపల్లి మండల కేంద్రంలో బోధన్‌నిజామాబాద్ ప్రధాన రహదారిపై ఓ బైకర్ ధ్రకర్ చేస్తూ అతి వేగంగా వెళ్తుండగా కారును ఆకస్మాత్తుగా ఆపివేశారు. దీంతో వెనకాల నుంచి వస్తున్న ఆటో కారును ఢీ కొట్టి పల్టీ కొట్టింది. ఘటనను గమనించిన స్థానికులు ఆటోలో నుంచి ప్రయా ణికులను బయటకు తీశారు. ఆటోలో ప్రయా ణిస్తున్న 8మందిలో నలుగురికి గాయాల య్యాయి. వారిని చికిత్స కోసం ఎడపల్లి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ఈ ఘటనలో కారు వెనుక భాగం ధ్వంసం కాగా ఆటో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది.

# పంచాయతీ స్థలాన్ని కబ్జా చేశారంటూ ఫిర్యాదు



ప్రజాపక్షం/ఎడపల్లి : ప్రభుత్వ భూములు కనబడ్డాయంటే కబ్జా దారులు ఇష్టానుసారం రెచ్చిపోయి ఆ భూములు ఆక్ర మణలకు దిగుతున్నారని, అడిగేవారు లేరనే ధీమాతో ఏకంగా షెడ్డులు వేసి స్థలాల్ని ఆక్రమిస్తున్నారంటూ కాలనీ వాసులు గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఎడపల్లి మండల కేంద్రంలో శివా రులో 2007లో ఏర్పాటైన సాయికృప నగర్ వెంచర్‌లో ఎల్పీ నంబర్ 93/06/హెచ్‌పిఓ/హెచ్1 లేఅవుట్‌కు సంబంధించి సామాజిక స్థలం(కామన్‌సైట్) సుమారు 30గుంటల భూమి ఉంది. దీనిని గ్రామానికి చెందిన ఎస్‌కె రఫీ అనే వ్యక్తి కబ్జా చేసి బోర్డు సైతం ఏర్పాటు చేశారు. దీనిపై సాయికృప నగర్ కాలనీ వాసులు శనివారం ఎంపీఓ మన్మోహన్ శాస్త్రీకి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరా జుకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సంద ర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. గతంలో సైతం ఎస్.కె.రఫీ, అతని తండ్రి కలిసి సాయికృప నగర్ వెంచర్‌లో ఎల్పీ నంబర్93/069/హెచ్‌పిఓ/హెచ్1 లేఅవుట్‌కు సంబంధించిన సామాజిక స్థలం (కామన్ సైట్)ను కబ్జా చేసి షెడ్డును సైతం వేయడం జరిగిందన్నారు. ఈ కబ్జాపై పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేస్తే ఆ షెడ్డును తొలగించి గ్రామ పంచాయతీకి తరలించారని అన్నారు. ఇటీవల కోర్టులో ఆ స్థలం తమకు చెందిందని తీర్పు వచ్చిం దని చెబుతూ ఆ స్థలంలో బోర్డును ఏర్పాటు చేశారని ఆరో పించారు. ఇకనైనా మండల స్థాయి అధికారులు, పంచా యతీ అధికారులు కబ్జా కోరల్లో ఉన్న స్థలాన్ని స్వాధీనం చేసుకొని కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవా లని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా పంచాయతీకి చెందిన 30గుంటల స్థలంలో పెన్సింగ్ వేసి పంచాయతీ స్థలం బోర్డు పెట్టాలని వారు కోరారు.



# వ్యభిచార గృహంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : మంచిర్యాల పోలీసు స్టేషన్ పరిధి లోని సంతోష్‌నగర్ సాయికుంట కాలనీలోని ఓ ఇంట్లో రహస్యంగా వ్యభిచారం గృహాన్ని నిర్వహిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ సిఐ ఆధ్వర్యంలో శనివారం దాడి చేశారు. వివరాల్లోకి వెళితే... సాయి కుంటలో ఓ ఇంటిని దైకు తీసుకుని కొంత మంది వ్యక్తులు వ్యభిచారం నిర్వహిస్తున్నారని సమాచారం అందడంతో ఆ ఇంటిపై పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో వ్యభిచారం నిర్వసిస్తున్న ఆర్గనైజర్ తోట మహేందర్‌తో పాటు విటుడు బోలెం శ్రీకాంత, మహిళను అదుపులోకి తీసుకుని మంచిర్యాల పోలీసుస్టేషన్‌లో అప్పగించినట్లు తెలిపారు.

# ఇన్‌చార్జి మంత్రి జిల్లాను పట్టించుకోవటం లేదు

## ఆర్మూర్ ఎమ్మెల్యేపైడి రాకేష్‌రెడ్డి ఫైర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి : దిశా సమావేశంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకే ష్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన సమా వేశంలో మాట్లాడుతూ ఇన్‌చార్జి మంత్రి జిల్లాను పట్టించుకోవటం లేదని మండిప డ్డారు. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లిపై ఫైర్ అయ్యారు. జిల్లా అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. జూపల్లి పేషీని పెట్రోల్ పోసి తగలబెడుతానంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేగాకుండా జిల్లాలోని విధులు నిర్వమిస్తున్న అధికారు లపై తీరుపై సైతం కూడా మండిపడ్డారు. కనీసం ప్రొటోకాల్ పాటించటం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓడిన నాయకు లకు ఇచ్చే గౌరవం గెలిచిన నాయకులకు ఇవ్వటం లేదన్నారు.

# పవన్‌కు మద్దతుగా ఎడపల్లిలో సంఘీభావ దీక్ష



ప్రజాపక్షం/ఎడపల్లి : సనాతన ధర్మ స్థాపన కోసం సనా తన బోర్డు వెంటనే ఏర్పాటు చేయాలని ఎడపల్లి మండల బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కలియుగ దైవమైన తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీపై పూర్తి విచారణ చేపట్టి వారిని వెంటనే శిక్షిం చాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హిందూ సనాతన ధర్మం బో ర్డును ఏర్పాటు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా ఎడపల్లి బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఎడ పల్లి మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద ఒకరోజు సంఘీభావ దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్ మాట్లాడారు. హిందూ సమాజాన్ని, ఐక్యతను దెబ్బ తీసే కుట్ర జరుగు తుందన్నారు. లడ్డు వివాదంపై కేంద్రం కూడా సిరియస్‌గానే ఉందని, తిరుమలలో లడ్డు విషయంలో మాత్రమే కాదని భక్తులు సైతం అనేక ఇబ్బందులకు గురవుతున్నా రని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లేపూల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చేతన్, ఉపాధ్య క్షులు సాయిలు, అరుణ్, సుధాకర్, హిందూ వాహిని జిల్లా కార్యదర్శి రఘు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.